www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 311 | పేజీలు : 5 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | ఆదివారం 21-07-2024

MHR TV

www. mhrtv.com

- అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం
- ప్రతి ఏడాది నోటిఫికేషన్ జారీ చేస్తాం
- అన్ని పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం
- అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30వేల ఖాళీలు భర్తీ చేశాం
- సీఎం రేవంత్ రెడ్డి
- ప్రజాభవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ప్రారంభోత్సవం




కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి, పాల్గొన్న మంత్రులు

# నిరుద్యోగాన్ని నిర్మూలిస్తాం

**హైదరాబాద్, జూలై 20 (ప్రజాస్వరం) :** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలన్నదే ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఏ సమస్య అయితే తెలంగాణ ఆకాంక్షకు బలమైన కారణమైందో దాన్ని పరిష్కరించే దిశగా అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన జాబ్ క్యాలండర్ ను ప్రకటించబోతున్నామని చెప్పారు. ప్రతి ఏటా మార్చి 31 లోగా అన్ని శాఖల్లో ఏర్పడిన ఖాళీల ఆధారంగా జూన్ 2 నాటికి నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ 9 లోపు నియామక పత్రాలను ఎంపికైన అభ్యర్థుల చేతుల్లో పెట్టాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులతో కలిసి ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమాన్ని సీఎం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ **మిగతా 2 లో..**

విలేకరులు కావలెను

ప్రజాస్వరం

పదిహేడు సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో విశిష్ట సేవలందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజాస్వరం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్ చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

సెల్ : 800 860 9999



# ఒడిశాలో షాడో క్యాబినెట్

- బీజేపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు నవీన్ పట్నాయక్ ప్లాన్
- ఓడిపోయిన పార్టీ ఎమ్మెల్యేలకు శాఖలు అప్పజెప్పడం దేశంలోనే తొలిసారి
- రేపటి నుంచి ఒడిశా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ప్రశ్నలతో ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టేలా వ్యూహం

2

**50 మంది ఎమ్మెల్యేలకు శాఖలు కేటాయించిన బీజేడీ**

ఇటీవల జరిగిన ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 25 ఏళ్ల పాటు ఏకచత్రాధిపత్యంగా రాష్ట్రాన్ని ఏలిన జేడీయూ పరాజయం పాలైంది. బీజేపీ అధికార పగ్గాలు చేపట్టడంతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు మాజీ సీఎం నవీన్ పట్నాయక్ 50 మంది ఎమ్మెల్యేలతో షాడో క్యాబినెట్ ను ప్రకటించారు. ఇలా ఓడిపోయిన పార్టీ క్యాబినెట్ ను ఏర్పాటు చేయడం దేశంలోనే తొలిసారి.

# బీజేపీ పోరుబాట

- కాంగ్రెస్ హామీల అమలుపై ఆందోళనలకు సన్నద్ధం
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేలా ప్రణాళికలు
- వరంగల్‌లో నిరసన సభ నిర్వహించాలని నిర్ణయం
- ప్రధాన ప్రతిపక్ష హోదా గుర్తింపు కోసం ఆరాటం
- 'లోకల్' ఎన్నికలే లక్ష్యంగా పావులు

2






రాజ్ భవన్ వద్ద విలేకరులతో మాట్లాడుతున్న కేటీఆర్

# నిరుద్యోగులపై పాశవిక దాడులు

- లైబ్రరీలో ఉన్న విద్యార్థులను ఈడ్చుకొచ్చి అరెస్టు చేశారు
- పరీక్షలు వాయిదా వేస్తే ఎన్ని కోట్లు ముట్టాయి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం

5

ఫిరాయింపులు, నిరుద్యోగుల అంశాలపై గవర్నర్‌కు ఫిర్యాదు




# ఏకధాటిగా...

2

**రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు**

- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- జలకళ సంతరించుకున్న ప్రాజెక్టులు
- మరో రెండు రోజులు భారీ వర్షాలు
- ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న ప్రాణహిత
- భద్రాచలం వద్ద 30.5 అడుగులకు గోదావరి
- 'తాలిపేరు' 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కులు కిందికి..

ఉగ్రరూపం దాల్చిన బొగత జలపాతం

జూరాల నుంచి శ్రీశైలంకు నీటి విడుదల

## యూపీఎస్‌సీ చైర్మన్ రాజీనామా

- వ్యక్తిగత కారణాలతో నిర్ణయం తీసుకున్న మనోజ్‌న్ సోనీ
- గతేడాది ఏప్రిల్‌లో బాధ్యతల స్వీకరణ

5

## డిగ్రీ పూర్తైతే రూ.10 వేలు

- నిరుద్యోగుల కోసం మహారాష్ట్ర సర్కారు పథకం
- ఉద్యోగం పొందే వరకు ఆర్థిక సాయం
- ప్రభుత్వంపై రూ.5500 కోట్ల భారం

2

# పర్యాటక రంగంపై దృష్టి సారించాలి

- అడవులు, జలపాతాల వద్ద అభివృద్ధి పనులు చేపట్టండి
- ఐటీ ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించాలి
- ఆదాయ మార్గాలు పెంచుకోవాలి
- క్రీడా మైదానాలను ఏడాదంతా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు
- సచివాలయంలో పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, ఎన్సీసీ బడ్జెట్‌పై సమీక్ష

2



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆదాయం పెంచుకోవడంపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, ఎన్ సీసీ బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కళాకారుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఏడాది మొత్తం క్రీడా ప్రాంగణాలు వినియోగంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పర్యాటక శాఖ సొంత ఆస్తులు, లీజ్ కు ఇచ్చిన వాటి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

# పర్యాటక రంగంపై దృష్టి సారించాలి

- అడవులు, జలపాతాల వద్ద అభివృద్ధి పనులు చేపట్టండి
- ఐటీ ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు
- సచివాలయంలో పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, ఎన్సీసీ బడ్జెట్ పై సమీక్ష

**హైదరాబాద్, జూలై 20, (ప్రజాస్వరం) :** రాష్ట్రంలో అదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్, వరంగల్ వంటి జిల్లాల్లో పచ్చని, దట్టమైన అడవులు.. జలపాతాలు ఉన్నాయి. వాటిని గుర్తించి ఐటీ ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించి ఆదాయాన్ని పెంచుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన సచివాలయంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, ఎన్ సీసీ బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సాంస్కృతిక సారథి కళాకారులు గత ఏడు నెలలుగా ఏ విధులు నిర్వహిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరా తీశారు. కళాకారులను సమాజ అభివృద్ధి కి పూర్తిగా వాడుకోవడం లేదు.. వారి సేవలు వినియోగించుకునేందుకు ఓ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో అనేక నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో వదిలేసింది.. ఫలితంగా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం నిరుపయోగమైంది. గతంలో ప్రారంభించి 90 శాతం పూర్తి చేసిన భవనాలను గుర్తించి నిర్మాణాలు పూర్తి చేయండి, మిగిలిన భవనాలు దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో క్రీడామైదానాలు ఉన్నాయి. వాటిని నిరుపయోగంగా ఉంచడం మూలంగా ఆక్రమణలు జరుగుతున్నాయి.. అధికారులు వెంటనే స్పందించి.. నిత్యం క్రీడలు నిర్వహించి... మైదానాలను ఉపయోగించు కోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు క్రీడా మైదానాల్లో క్రీడలు నిర్వహించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొన్నిచోట్ల క్రీడామైదానాలు ఆక్రమణలకు గురైనట్టుగా సమాచారం ఉంది.. వెంటనే ఆ విషయాలపై దృష్టి సారించి ఆక్రమణ దారులను ఖాళీ చేయించండి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఏడాది మొత్తంగా ప్రభుత్వ క్రీడా మైదానాల్లో యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పర్యాటక శాఖ సొంత ఆస్తులు, లీజ్ లో ఉన్న ఆస్తుల వివరాలపై ఒక సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, అడవులను పర్యాటక, సాంస్కృతిక శాఖలు పెద్ద సంఖ్యలో వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు.

కల్చర్ అంటే ఆటలు పాటలు అనుకుంటున్నారు.. కానీ కల్చర్ అంటే జీవన విధానం అని చాలా మందికి తెలియదని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కళాకారులు ప్రజల జీవన విధానంలో మెరుగైన మార్పులు తెచ్చేందుకు.. తీసుకునే ఆహారం, వేసుకునే దుస్తులు ఇలా అన్ని అంశాల పైన గ్రామీణ ప్రజానీకాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి అన్నారు. రాష్ట్రంలో ఉన్న చెక్ పోస్ట్ లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించేందుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు. రాష్ట్రంలో సంస్కృతి, వారసత్వ సంపదలు ఘనంగా ఉన్న ఆ మేరకు వాటిని వినియోగించుకుని పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించలేక పోతున్నాం, రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షించేందుకు దృష్టి సారించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామ కృష్ణా రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వాణిజ్య పన్నుల శాఖ ఉన్న తాధికారి ఎస్ ఏ రిజ్వి, వైఏటీసీ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, యూత్ సర్వీసెస్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలికేరి, టూరిజం కార్పొరేషన్ ఎండీ ప్రకాష్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలు

### ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జూలై 20 (ప్రజాస్వరం) :** హైదరాబాద్ మాదాపూర్ నోవాటెల్లో కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలు శని, ఆదివారం నిర్వహించనున్నారు. ఈ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం హాజరయ్యారు. 2000 మందికి ప్రత్యేక స్కానర్ ద్వారా ఆహ్వానం అందించారు. అమెరికా, కెనడా తదితర 23 దేశాల నుంచి ఈ మహాసభలకు హాజరవుతున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి సభ్యులు పాల్గొంటున్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

# ఏకధాటిగా...

- రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- జలకళ సంతరించుకున్న ప్రాజెక్టులు
- భద్రాచలం వద్ద 30.5 అడుగులకు గోదావరి
- 'తాలిపేరు' 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కులు కిందికి..
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల ఇన్ ఫ్లో
- సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం
- ఉగ్రరూపం దాల్చిన బొగత జలపాతం

హైదరాబాద్ జూలై 20, (ప్రజాస్వరం) : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం తీరం వైపుకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమైందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఒడిశా – ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతున్నది. పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తుండగా వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటమట్టం 30.5 అడుగులకు చేరడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 20,914 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది.

**సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం**

**భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలోని పినపాక నియోజకవర్గం లో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకి పినపాక, కరకగూడెం, మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను చిత్తడిగా మారడంతో ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. మణుగూరు సింగరేణి ఉపరితల బొగ్గు గనుల్లో 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉపరితల గనుల్లో వర్షపు నీరు చేరడంతో బొగ్గు రవాణా, ఉత్పత్తికి ( ఓబీ) మట్టి పనులకు అంతరాయం ఏర్పడింది. 36 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి, 2 లక్షల 90 వేల క్యూబిక్ మీటర్ల ( ఓబీ) మట్టి వెలికితీత పనులకు ఆటంకం ఏర్పడింది, సింగరేణి ఉపరితల బొగ్గు గనులు ఓసీ2 ఓసీ4 మణుగూరు ఓసీ లో 85 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి 11 లక్షల 60 వేల క్యూబిక్ మీటర్ల (ఓబీ) మట్టి వెలికితీత పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అశ్వాపురం మండలంలో ఇసుక వాగు, కరకగూడెం మండలంలో పెద్దవాగు మణుగూరు మండలంలో కోడిపుంజుల వాగులు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్ల చెరువులు అలుగులు పోయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు.

**వరంగల్ లో చెరువులకు జలకళ**

జిల్లాలోని చెరువులు జలకళ సంతరించుకున్నాయి. మొత్తం 816 చెరువులు, కుంటలు ఉండగా, 75% నుంచి 100% వరకు నిండిన 81 చెరువులు, 25% నుంచి 50% వరకు నిండిన 488 చెరువులు, 50% నుంచి 75% వరకు నిండిన 62 చెరువులు ఉన్నాయి.

**శ్రీరామ్ సాగర్ కు వరద ఉధృతి**

**కరీంనగర్ :** ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కు వరద ఉధృతి కొనసాగుతుంది. అటు మహారాష్ట్ర, ఇటు తెలంగాణలో వర్షాలు పడుతుండటంతో 20 వేల 914 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1090 అడుగులు కాగా, ప్రస్తుతం 1065 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నిల్వ 90 టీఎంసీలు.. ప్రస్తుతం 16 టీఎంసీలుగా ఉంది.

**ఓపెన్ కాస్ట్ గనుల్లో వరద నీరు**

**ఖమ్మం :** అల్పపీడన ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురవడంతో సత్తుపల్లిలోని కిష్టారం, జేవీఆర్ ఓపెన్ కాస్ట్ గనుల్లోనీ వర్షపు నీరు చేరింది. కిష్టారం 18వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి,21 వేల క్యూబిక్ మీటర్ల మట్టివెలికితీత పనులకు అంతరాయం కలిగింది. జేవీఆర్ ఓపెన్ కాస్ట్ లో 10వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి, 14వేల మట్టి వెలికితీత పనులకు ఆటంకం ఏర్పడింది. ఓపెన్ కాస్ట్ లో నిలిచిన నీటిని భారీ మోటార్ల సహాయంతో బయటకు పంపే ప్రయత్నం చేస్తున్నారు. భారీగా నష్టం వాటిల్లినట్టు సింగరేణి యాజమాన్యం చెబుతోంది.

**ఉగ్రరూపం దాల్చిన బొగత..**

**ములుగు :** ఎగువ కురుస్తున్న భారీ వర్షాలతో పాటు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ములుగు జిల్లా వాజేడు మండలం లోని బొగత జలపాతం ఉగ్ర రూపం దాల్చుతుంది. జలపాతం వద్ద భారీగా వరద నీరు చేరడంతో పర్యాటకులు జలపాతాన్ని చూసి మంత్ర ముగ్ధులవుతున్నారు. పర్యాటకులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి జలపాతాల అందాలను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. జలపాతం వద్ద వరద నీరు చేరడంతో అధికారులు పర్యాటకులను నీటి లోనికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**జూరాల ప్రాజెక్ట్ కు భారీ వరద**

**జోగులాంబ గద్వాల :** జూరాల ప్రాజెక్ట్ కు భారీ వరద పోటెత్తింది. దీంతో ఐదు గేట్లు ఎత్తివేశారు. ఇన్ ఫ్లో 70,000 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 56,865 క్యూసెక్కులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుతం 317.420 మీటర్లు ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు, ప్రస్తుతం 7.498 టీఎంసీలు. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాలలో 10 యూనిట్లలో 395 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

**జూరాల నుంచి శ్రీశైలానికి నీటి విడుదల..**

**హైదరాబాద్ :** కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కృష్ణా నదిలోకి వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీ వరద నీరు చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి జూరాల నుంచి నీటిని అధికారులు వదిలారు. జూరాల రిజర్వాయర్ నుంచి స్పిల్ వే ద్వారా 19,615 వేల క్యూసెక్కులు, జల విద్యుత్ ద్వారా 37వేల 250 క్యూసెక్కుల చొప్పున 56, 865 క్యూసెక్కుల నీటిని దిగువకు అధికారులు వదిలారు.

## కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి సీఎస్ శాంతి కుమారి

**హైదరాబాద్ :** ఉత్తర తెలంగాణలోని 11 జిల్లాల్లో ఆదివారం, సోమవారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.



## ఒడిషాలో షాడో క్యాబినెట్

### బీజేపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ప్లాన్

**భువనేశ్వర్,జూలై 20 :** ఇటీవల జరిగిన ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి.. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అంతకుముందు వరుసగా 5 సార్లు బిజు జనతా దళ్.. గెలిచి ఆ పార్టీ అధినేత నవీన్ పట్నాయక్ ఏకంగా 25 ఏళ్ల పాటు ఏకచత్రాధిపత్యంగా ఒడిశా రాష్ట్రాన్ని పాలించారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేడీ ఘోర పరాభవాన్ని మూటగట్టుకోవడంతో నవీన్ పట్నాయక్ సీఎం సీటు నుంచి దిగిపోయారు. ఈ క్రమంలోనే కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు నవీన్ పట్నాయక్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచేందుకు షాడో కేబినెట్ ఏర్పాటు చేశారు. 50 మంది బీజేడీ ఎమ్మెల్యేలకు పలు శాఖలను కేటాయించారు. దీంతో మన దేశ చరిత్రలోనే ఓడిపోయిన పార్టీ తమ ఎమ్మెల్యేలకు శాఖలు కేటాయించి.. బీజేడీ రికార్డుల్లోకి ఎక్కింది. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరగా.. మోహన్ మాంఝీ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే బీజేపీ ప్రభుత్వానికి చెక్ పెట్టడంతోపాటు.. ప్రజలకు జవాబుదారీని చేసేందుకు నవీన్ పట్నాయక్ షాడో క్యాబినెట్ ను ఏర్పాటు చేశారు. బీజేడీకి చెందిన 50 మంది ఎమ్మెల్యేలకు శాఖలు కేటాయించారు. మాజీ ఆర్థిక మంత్రి ప్రసన్న ఆచార్యకు.. ఆర్థిక శాఖ పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. పరిపాలన, ప్రజా ఫిర్యాదులను ఎమ్మెల్యే ప్రతాప్ దేబ్ పర్యవేక్షించనున్నారు. మాజీ మంత్రి నిరంజన్ పూజారి.. గృహ, ఆహారం, వినియోగదారుల సంక్షేమ శాఖలు చూసుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే షాడో కేబినెట్ కు సంబంధించిన ఉత్తర్వులను బీజేడీ జారీ చేసింది.అయితే బీజేడీ నేతృత్వంలో.. మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఏర్పాటు చేసిన ఈ షాడో కేబినెట్ కు ఎలాంటి అధికారాలు ఉండవు. పైగా ఇది ప్రభుత్వ అధికారిక సంస్థ కూడా కాదు. ఇక జూలై 22 వ తేదీ నుంచి ఒడిశా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వంలోని ఆయా శాఖల నిర్ణయాలు, విధానాలను పరిశీలించేందుకు గాను షాడో కేబినెట్ ను నియమించారు. ఇక బడ్జెట్ సమావేశాల బాధ్యతను ఈ షాడో క్యాబినెట్ కు అప్పగించారు. దీంతో అసెంబ్లీలో చర్చ సమయంలో ఆయా శాఖలను పర్యవేక్షించే బీజేడీ ఎమ్మెల్యేలు.. సంబంధిత మంత్రులను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేయనున్నారు. ఇలా చేయడం వల్ల సీఎం మోహన్ మాఝీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఒక రాష్ట్రంలో షాడో కేబినెట్ ఏర్పాటు చేయడం మన దేశంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.



అక్షరాభ్యాసంలో పాల్గొన్న అంగన్ వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**హుజూర్ నగర్, జూలై 20 (ప్రజాస్వరం) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట – అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చివరి రోజు హుజూర్ నగర్ ఐసీడీఎస్ పరిధిలోని 5.7.10 అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఐసీడీఎస్ సూపర్ వైజర్ సోమమ్మ పర్యవేక్షణలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 16వ వార్డు కౌన్సిలర్ కారంగుల విజయ హాజరై చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో వైభవంగా సామూహిక అక్షరాభ్యాసాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు ఆకుల రజని, ఇట్టిమల్ల రేణుక, మీసాల నాగమణి, ఆయాలు ఉమా జీవమ్మ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు



సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కె కేశవ రావు శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన వెంట హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే నాగేందర్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ దీపామున్షి ఉన్నారు.

## నిరుద్యోగాన్ని నిర్మూలిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ సీసీఎల్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సివిల్స్ లో ప్రిలిమ్స్ సాధించి మెయిన్స్ కు ఎంపికైన యువతీ యువకులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తుందని ముందు ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఉండాలన్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా, సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించి సమర్థులైన వారిని ఎంపిక చేస్తుందన్న నమ్మకం కలగాలన్నారు. ఎంపికలో సామాజిక న్యాయం పాటిస్తామని, ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, మహిళా రిజర్వేషన్లు పరిగణలోకి తీసుకుంటామన్నారు.

గ్రూప్ I, II, III, ప్యారా మెడికల్, పోలీస్, డీఎస్సీ, టెట్... ఇలా ఏ పరీక్షలైనా సరైన సమయంలో పకడ్బందీగా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ప్రాధాన్యమని చెప్పారు. కష్టపడే విద్యార్థులకు ఈ ప్రభుత్వం భుజం తడుతుందని భరోసానిచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే చిత్తశుద్ధితో 30 వేల ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేసిన విషయాన్ని గుర్తుచేస్తూ దానిని బట్టి ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

నాడు తెలంగాణ అంటే నిరుద్యోగానికి పర్యాయపదంగా ఉండేదని, తెలంగాణ ఏర్పడినప్పుడు 20, 22 ఏళ్ల వయసున్న యువకులు ఉద్యోగం కోసం గత పదేళ్లలో ఎన్నో ఆశలు పెట్టుకుంటే ఆనాడు జరిగిన అనేక పొరపాట్ల వల్ల ఏ పరీక్షా సమయానికి జరగక, పరీక్షా పత్రాలు లీకై పల్లీ బఠాణీల్లా మార్కెట్ లో దొరకడం వంటి అనేక పరిణామాలతో వారిలో నమ్మకం సన్నగిల్లడమే కాకుండా వారి జీవితంలో పదేళ్ల విలువైన కాలం వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి యూపీఎస్సీ లో విజయం సాధించిన అభ్యర్థులకు ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేసి అభినందించారు



కార్యక్రమానికి హాజరైన యూపీఎస్సీలో విజయం సాధించిన అభ్యర్థులు

# డిగ్రీ పూర్తైతే రూ.10 వేలు

- నిరుద్యోగుల కోసం మహారాష్ట్ర సర్కారు పథకం
- ఉద్యోగం పొందే వరకు ఆర్థిక సాయం
- ప్రభుత్వంపై రూ.5500 కోట్ల భారం

ముంబై, జూలై 20 : మహారాష్ట్రలోని ఏక్ నాథ్ శిండే ప్రభుత్వం సంచలన పథకాన్ని ప్రకటించింది. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు భారీ నిరుద్యోగ భృతిని ప్రకటించింది. ఈ పథకంలో భాగంగా 12వ తరగతి పాసైన వారికి నెలకు రూ.6 వేల భృతిని ప్రభుత్వం అందించనుంది. డిప్లొమా పూర్తి చేసిన వారికి నెలకు రూ.8 వేలు లభించనుంది. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారికి అత్యధికంగా నెలకు రూ.10 వేలు ప్రభుత్వం ఇవ్వనుంది. విద్యార్థులు తమ చదువు పూర్తి చేసుకొని ఉద్యోగం సాధించేవరకూ అండగా ఉండే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం ప్రకటించినట్లుగా ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శించే వెల్లడించారు. తొలి ఏకాదశి సందర్భంగా పండరిపూర్ లో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ భారీ పథకాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగానే ఈ సమయంలో ప్రకటించింది. మరికొద్ది నెలల్లో మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో నిలదొక్కుకోవడం కోసమే ఏక్ నాథ్ షిండే ప్రభుత్వం ఈ పథకాన్ని ఇప్పుడు తెచ్చిందని చెబుతున్నారు. ఈ పథకం అమలు చేస్తే ప్రభుత్వంపై ఏకంగా రూ.5,500 కోట్ల భారం పడనుంది. ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే ఈ పథకాన్ని ప్రకటిస్తూ.. 'లాడ్లీ బెహన్ యోజన' పథకం గురించి కూడా ప్రస్తావించారు. మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. త్వరలోనే నెలకు రూ.1500 మా అక్కాచెల్లెళ్ల ఖాతాలో జమ చేస్తామని అన్నారు. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం జూలై 1, 2024 నుండి అమలు చేస్తామని చెప్పారు. అందుకే, అన్నదమ్ముల కోసం కూడా కొత్త పథకాన్ని మొదలుపెట్టినట్లు చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక కూడా ఇలా ఉంటుందని సీఎం చెప్పారు. చదువు పూర్తయిన యువకుడు ఏడాదిపాటు పరిశ్రమ లేదా పరిశ్రమయేతర కంపెనీలో అప్రెంటిస్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత అక్కడ వర్క్ ఎక్స్ పీరియన్స్ సంపాదించి, ఆ అనుభవంతో ఉద్యోగం కూడా సంపాదించుకోవచ్చు. ఒక విధంగా ఈ పథకం ద్వారా స్కిల్ కలిగిన మానవవనరులను సృష్టిస్తున్నట్లు ఏక్ నాథ్ షిండే చెప్పారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన యువతను అందించబోతున్నామని అన్నారు.

# బీజేపీ పోరుబాట



## కాంగ్రెస్ హామీల అమలుపై ఆందోళనలకు సన్నద్ధం

**హైదరాబాద్, జూలై 20 (ప్రజాస్వరం) :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై పోరుకు భారతీయ జనతా పార్టీ సన్నద్ధమవుతోంది. వందరోజుల హామీలు 8 నెలలైన అమలు చేయకపోగా.. డిక్లరేషన్ల పేరుతో ఆయా వర్గాలను వంచించారంటూ టీబీజేపీ నిరసన సభలకు సన్నాహాలు చేస్తోంది. ఓ వైపు అధికార కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో మెజారిటీ అమలు చేస్తున్నామని.. ఒక్కో హామీ నెరవేరుతోందంటూ సంబురాలు చేసేందుకు రెడీ అవుతోంది. దానికి పోటాపోటీగా విపక్ష బీజేపీ అటకెక్కిన మరిన్ని హామీలంటూ ఆందోళనలకు శ్రీకారం చుడుతోంది. రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో రానున్న లోకల్ బాడీ ఎన్నికలే లక్ష్యంగా అన్ని పార్టీలు పావులు కదుపుతున్నాయి. అందుకు అధికార హస్తం పార్టీ సైతం హామీలు అమలు చేస్తున్నామంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు ఉత్సవాల పేరిట కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. అయితే ప్రతిపక్ష పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసిన కమలం పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లాలని గట్టిగా నిర్ణయించుకుంది. ఇప్పటికే నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం రోడ్లెక్కి ధర్నాలు, పార్టీ కార్యలయాల ముట్టడిలు చేపట్టగా.. మహిళలకు రక్షణ లేదంటూ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఇటీవల ధర్నాచౌక్ లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాడానికి ఆయా జిల్లా కేంద్రాల్లో డిక్లరేషన్ల పేరుతో భారీ సభలు పెట్టి హామీలు ఇచ్చి అరకొరగా అమలుతో ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. కాంగ్రెస్ ఎక్కడైతే డిక్లరేషన్లు పెట్టిందో అక్కడే అదే వర్గాల ప్రజలతో నిరసన సభలకు కాషాయదండు స్కెచ్ వేసింది. కాంగ్రెస్ చేస్తోన్న మోసాలను తాము అక్కడే డిక్లేర్ చేస్తామంటూ కమలం నేతలు చెబుతున్నారు. నిరుద్యోగులకు రాహుల్ గాంధీ, రేవంత్ ఎక్కడైతే సిటీ సెంట్రల్ లైబ్రరీ దగ్గర జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చారో అక్కడి నుంచే పోరాటానికి బీజేపీ రెడీ అయింది.. వరంగల్ లో కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన చోటే రైతులతో అతిపెద్ద నిరసన సభ పెట్టి హస్తం పార్టీ మోసాన్ని డిక్లేర్ చేస్తామని బీజేపీ నేతలు చెప్పారు.

చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, సరూర్ నగర్ లో యూత్ డిక్లరేషన్, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, హైదరాబాద్ లో మైనార్టీ డిక్లరేషన్లు కాంగ్రెస్ ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లోనే హామీలు అమలు వైఫల్యాలను ఎండగట్టాలని.. భారీ నిరసన సభలతో రేవంత్ సర్కారు మోసాలను ప్రజలకు వివరిస్తామని అంటోంది కమలం పార్టీ. మొత్తంగా రాష్ట్రంలో అధికార విపక్షాల మధ్య మరో ఆసక్తికర పోరు నెలకొంది.

# నైపుణ్యం ఉంటే.. విజయం మీ వెంటే

## శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, జులై 20 (ప్రజా స్వరం) :

యువతకు నైపుణ్యముంటే విజయం వరిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలోని వివిధ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు కలెక్టర్ రాహుల్ రాజ్ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆసక్తి గల యువతను ఎంపిక చేసుకుని వివిధ రంగాల్లో వారికి శిక్షణ అందించామన్నారు. దీని ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. శిక్షణ తీసుకున్న యువతకు వారి ఆసక్తిని బట్టి ఆయా రంగంలో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం బ్యాంకుల ద్వారా లోన్స్ మంజూరు చేయిస్తామన్నారు. ప్రతి అంశంలో బేసిక్స్ నేర్చుకోవాలని నూతనంగా ఆలోచించి, ఆ రంగంలో నైపుణ్యత సంపాదించుకోవాలన్నారు. 2022 నుండి ఇప్పటి వరకు మొత్తం 8 బ్యాచ్‌లో 727 మంది యువతి, యువకులు వివిధ కోర్సుల్లో శిక్షణ తీసుకున్నారని తెలిపారు. ప్రతి కోర్స్‌కు 3 నెలల శిక్షణ ఉంటుందన్నారు. ప్రస్తుతం 6వ, 7వ బ్యాచ్‌లోని 117 మంది శిక్షణ పూర్తి చేసుకుని ఉత్తీర్ణులైన యువతకు సర్టిఫికెట్స్ అందజేశామన్నారు. 9వ బ్యాచ్ అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి నాగరాజు, సెంటర్ ఇన్‌చార్జి మనీషా, సిబ్బంది రాజు, లలిత, అనిత, సంతోష్, రాజేంద్రప్రసాద్, తయ్యబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఒక్కోదానికి 20 ఎకరాల స్థలం

రామాయంపేట, జులై 20 (ప్రజా సర్వం) :

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి 20 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం రామాయంపేటలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాల్లో నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. అందుకోసం స్థలాన్ని పరిశీలిస్తున్నామన్నారు. రామాయంపేట మున్సిపాలిటీలో మూడు లొకేషన్లలో స్థల పరిశీలన చేయగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టిన నేషనల్ హైవే పక్కన, మరొకటి కోమటిపల్లి రోడ్డు దగ్గరలో ఉన్న భూమికి సంబంధించి పరిశీలించామన్నారు. 20 ఎకరాలు అవసరం ఉన్న మేరకు ఎక్కడ అణువుగా ఉంటే ఆ స్థలానికి సంబంధించి సంబంధిత తహశీల్దార్ రజని కుమారి, ఆర్ అండ్‌బీ ఈఈ సర్దార్ సింగ్‌ను ప్రతిపాదన సిద్ధం చేసి అందించాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అన్ని సంక్షేమ శాఖలు విద్యార్థులకు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడితే భేద భావన అభిప్రాయం పోతుందన్నారు.



## బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రేషన్ బియ్యం గతంలో అక్రమంగా తరలించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశామని, జిల్లాలోని శంకరంపేట-ఏ మండలంలో అక్రమంగా తరలిస్తున్న పిడీఎస్ బియ్యం 356.50 క్వింటాల్స్ వాహనాన్ని సీజ్ చేశామన్నారు. ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వాహనంపై సీజ్ చేశామని, ఓనర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. అంతేకాదు వాహనంపై రూ.4 లక్షల జరిమానా విధించామన్నారు. ఎవరైన పిడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం..

ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్యాలయాల్లో పాటు, అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం కలెక్టరేట్‌లో వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటు పాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్‌లో ఈ ప్రజా పాలన సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్‌పీజీ కస్టమర్ ఐడీ, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ డీఎస్పీ రాజేశ్వర్ బదిలీ

### బదిలీకి అల్లర్లే కారణమా..?



మెదక్, జులై 20 (ప్రజా స్వరం) :

పోలీసులు వరుస బదిలీలు సంచలనం సృష్టిస్తున్నాయి. మెదక్ డీఎస్పీ రాజేశ్వర్‌ను బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఎస్పీతో పాటు మెదక్ టౌన్ సీఐ, రూరల్ సీఐలు బదిలీ కాగా.. అదేదారిలో డీఎస్పీ రాజేష్ బదిలీ కావడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. మెదక్‌లో ఎప్పుడూ లేని విధంగా మత కల్లోలాలు జరగడం మూలంగా ఇప్పటికే ఇద్దరు సీఐలు, ఎస్పీ సైతం బదిలీ అయిన విషయం తెలిసిందే. మెదక్ అల్లర్లకు పోలీసుల సంఘటన స్థలంలో నిర్లక్ష్యమే కారణం అనే విమర్శలు ప్రతిపక్షాలు చేశారు. దీనిలో భాగంగానే బదిలీల ప్రక్రియ చేపట్టిన అధికారులు డీఎస్పీ రాజేశ్వర్‌ను బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన డీఎస్పీని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. మెదక్ జరిగిన అల్లర్ల అనంతరం మెదక్‌లో ఉన్న అధికారులంతా దాదాపు బదిలీ అయ్యారు.

## నర్సింహకు ఘన సన్మానం



మనోహరాబాద్, జూలై 20 (ప్రజా స్వరం) :

ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ తమ సామాజికవర్గ సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు కృషి చేస్తానని ఏకలవ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎరుకల నర్సింహ అన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన తమ సామాజిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమైన నరసింహను శనివారం కాళ్లకల్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీరాబోయిన గోపాల్, మల్లారెడ్డి, రవి, తుమ్మల రాజు, పూట్ల సత్యనారాయణ, మద్దుల నాగరాజు గౌడ్, ఐలేష్, దండు సత్యనారాయణ, పెద్దింటి చంద్రయ్య, అచ్చగౌని ప్రభాకర్‌గౌడ్, కొత్తకాపు శ్రీనివాస్ , కృష్ణ, ఇర్ఫాన్, అన్వర్, ఎల్లేష్, దుర్గేశ్, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు

రామాయంపేట, జులై 20 (ప్రజా సర్వం) :

రుణమాఫీ 2024 సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేయడానికి రామాయంపేట మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ 12122018 నుండి 09122023 ఈ సమయంలో పంట రుణాలు తీసుకున్న రైతులు అందరూ అర్హులు, కుటుంబానికి రెండు లక్షల చొప్పున రుణమాఫీ జరుగుతుందన్నారు. ఈ క్రమంలో మొదటి విడతగా లక్షలోపు పంట రుణాలు కలిగిన రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. రైతులకు సందేహాలుంటే గ్రీవెన్ సెల్‌కు వచ్చి వారి ఆధార్ వివరాలను అందజేస్తే వారి సందేహాలను నివృత్తిని చేసుకోవచ్చాన్నారు. ఇప్పుడు కేవలం ఒక లక్ష లోపు రుణాలు కలిగిన రైతుల ఖాతాల్లో నిధులు జమవుతున్నాయని, త్వరలోనే లక్షన్నర, రెండు లక్షల వరకు ప్రతి కుటుంబానికి జమ అవుతాయన్నారు.

## ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి



మనోహరబాద్, జూలై 20 (ప్రజా స్వరం) :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఎన్నికల ప్రచారంలో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్ నాయకులు డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల వయస్సు కలిగిన ముదిరాజ్‌లకు ఆసరా ఫించన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీకి 1000 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ తరపున మనోహరాబాద్ మండల తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాళ్ళకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్, రంగాయిపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణం, నాయకులు భిక్షపతి, ముప్పిరెడ్డిపల్లి సత్యం, నర్సింహులు, సత్యనారాయణ, వెంకటేశ్, సుధాకర్, కుంట రాజు, కుచారం రమేష్, బాను తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరిట లింకులు వస్తే ఓపెన్ చేయొద్దు

గజ్వేల్, జూలై 20 (ప్రజా స్వరం) :

రైతు రుణమాఫీ అంటూ ఫోన్ కు లింకులు వస్తే ఓపెన్ చేయవద్దు అని గజ్వేల్ సిఐ బి సైదా సూచించారు ప్రభుత్వం ఏదైనా కార్యక్రమం ప్రారంభించగానే సైబర్ నేరగాళ్లు అదే పేరిట ఆన్ లైన్ మోసాలు చేస్తున్నారని పేర్కొన్నారు దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయడం లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయడం వల్ల డబ్బులను రికవరీ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## రుణమాఫీ చారిత్రక నిర్ణయం

### టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్



రామాయపేట, జూలై 20 ( ప్రజా సర్వం) :

రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేయడం చారిత్రక నిర్ణయమని టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలన్నారు. లేకపోతే అబద్దాల హరీశ్‌రావుకి దూరంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, వారి కోసమే పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల కృషితో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తుందన్నారు. కానీ మోడీ ఆటలు ఇక చెల్లవన్నారు.

## గల్లంతైన మృతదేహం లభ్యం

పటాన్‌చెరు, జూలై 20 (ప్రజా స్వరం) :

క్వారీ గుంతలో పడి ట్రాక్టర్ డ్రైవర్ గల్లంతైన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మెదక్ జిల్లా తిమ్మక్కపూర్‌కు చెందిన నర్సింహులు (38) బతుకుదెరువు కోసం వచ్చి లక్డారం గ్రామంలో ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గ్రామ పరిధిలో మూతబడిన క్వారీలో వడ్డెర్లు కొట్టిన రాయిని ట్రాక్టర్‌లో రవాణా చేస్తున్నారు. గురువారం డ్రైవర్‌గా ఉన్న నర్సింహులు ట్రాక్టర్ నడుపుతూ ప్రమాదవశాత్తు 20 అడుగుల ఎత్తు నుంచి క్వారీ నీటి గుంతలో వాహనంతో సహా పడిపోయాడు. 36 గంటల అనంతరం క్వారీలో నుంచి మృతి దేహం బయటికి తేలింది. స్థానిక అధికారులు పోలీసులు ఎలాంటి సహాయక చర్యలకు నోచుకోలేదని,క్వారీ యజమాని నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



చేగుంట, జులై 20(ప్రజా స్వరం) :

మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నేడు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కర్రె సిద్ధి రాములు మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని,. విద్యార్థులకు ప్రతి ఇండ్లలో చదువుకునేందుకు కనీస సౌకర్యాలు, రీడింగ్ కార్నర్లు ఏర్పాటు చేయాలనీ తెలియజేశారు. తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు భాగస్వామ్యం అందించాలని ప్రతి నెల మూడవ శనివారం పాఠశాలలో జరిగే తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత సంతోషిమాత తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

రామాయంపేట, జూలై 20 ( ప్రజా సర్వం) :

రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి, ప్రమాదాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం రామాయంపేటలో విస్తృత పర్యటన చేపట్టిన కలెక్టర్.. ముందుగా బైపాస్‌లో ప్రమాదాలు జరుగుతున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారుల వేగానికి కళ్లెం వేసేలా భద్రతా ప్రమాణాలు పాటించేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈ సర్దార్ సింగ్, తహశీల్దార్ రజనికుమారి తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞన్ ఓక్ స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ



పటాన్‌చెరు, జూలై20, (ప్రజాస్వరం) :

పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో జ్ఞన్ ఓక్ స్కూల్‌లో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిసరుద్దీన్ మాట్లాడుతూ ఆషాడమాసంలో బోనాల ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. భోనం అనగా భోజనం అని అర్ధమని, ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళ్తారని, అమ్మవారిని భోనంతో ఎదుర్కొని ఓడి బియ్యం, చీరే, సారెలను అమ్మవారికి అందించి పూజిస్తారన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా తమ సంస్కృతి ఆచార సంప్రదాయాలను గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ రెహాన్, ప్రిన్సిపాల్ నిసరుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వైభవంగా గీతం పట్టభద్రుల దినోత్సవం

పటాన్‌చెరు, జూలై 20,(ప్రజా స్వరం) :

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు సమీపంలో నెలకొని ఉన్నగీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం 15వ పట్టభద్రుల దినోత్సవం (స్నాతకోత్సవం) వైభవంగా నిర్వహించారు. గీతం ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ వై. గౌతమరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బార్క్లేస్ బ్యాంక్ ఇండియా పూర్వ సీఈవో రామ్ గోపాల్ ముఖ్యతిథిగా హాజరయ్యారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి 202324 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సెన్స్, ఫార్మశీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులు పూర్తిచేసిన 1,490 మంది పట్టాలు పొందడానికి అర్హత సాధించారు. కాగా, ప్రత్యక్షంగా 1,325 మంది, పరోక్షంగా (ఇన్ ఆబ్సన్సియా) 69 మంది పట్టభద్రులకు డిగ్రీలను, 23 మంది ప్రతిభావంతులకు బంగారు పతకాలను అందజేశారు. బీటెక్ 708, ఎంటెక్ 13, బీఎస్సీ 103, ఎమ్మెస్సీ 72, ఎంఏ బీఏలో 67, ఎంబీఏ 93, బీబీఏ 149, బీకాం 22, బీ.ఫార్మశీఎం.ఫార్మశీ 27, బీ. ఆర్కిటెక్చర్ 24, పీహెచ్ డీలో 24 మంది పట్టభద్రులయ్యారు. ఈసీఈ విభాగంతో పాటు బీటెక్ టాపర్గా నిలిచిన కె.కీర్తికి గీతం అధ్యక్షుడి పేరిట నెలకొల్పిన రెండు బంగారు పతకాలను అందుకోగా, పీజీ బెస్ట్ ఆల్ రౌండర్ గా ఎంబీఏ విద్యార్థి శివకుమార్, శివాంజలి, యూజీ బెస్ట్ ఆల్ రౌండర్ గా బీఎస్సీ విద్యార్థిని వర్ష మెథైలి నిమ్మకాయల బంగారు పతకాలను అందుకున్నారు. పచ్చటి ప్రకృతి మధ్య సుందర ప్రాంగణంలో నెలకొని ఉన్న గీతం ప్రాంగణానికి వెళ్లే దారులన్నీ బ్యానర్లతో అలంకరించారు. అంతర్జాతీయ సదస్సులను తలపించేలా దారుల వెంట బారులు తీరిన రంగు రంగుల జెండాలు మరింత శోభను ఇనుమడింపజేశాయి. అందంగా తీర్చిదిద్దిన రంగవల్లులు, పూల అలంకరణలు వీనుల విందు చేశాయి. పట్టాలను అందుకోవడానికి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఆవరణలో సందడి నెలకొంది. తమంత ఎదిగి ప్రయోజకులవుతున్న పిల్లలను చూసుకుంటూ తల్లిదండ్రులు మురిసిపోగా, పట్టాలు అందుకున్న విద్యార్థులు హిప్ హిప్ హుర్రే నినాదాలతో తమ హర్షధ్వానాలను వ్యక్తపరిచారు. తల్లిదండ్రుల ఆత్మీయ ఆలింగనాలు, మిత్రులను హృదయానికి హత్తుకుపోవడం వంటి దృశ్యాలు వాతావరణాన్ని ఆహ్లాదకరం చేశాయి. పట్టభద్రులంతా తెల్లని దుస్తులు, ఎర్రని కండువాలతో వచ్చి భారతీయను వ్యక్తపరిచారు. దీనితో ప్రాంగణమంతా దవళవర్ణ శోభితంగా మారింది. బంగారు పతక విజేతలు, పట్టభద్రులు పలువురు గీతమ్ తో తమకున్న అనుబంధం, అక్కడ ఎదిగిన తీరు, విద్యనభ్యసించేటప్పటి పలు మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. మొత్తంగా పండుగ వాతావరణంలో గీతం 15వ పట్టభద్రుల దినోత్సవం విజయవంతంగా ముగిసింది.

# నకిలీ నోట్ల కేసులో నిందితుల అరెస్ట్

## రూ.7.95 లక్షల విలువైన నకిలీ నోట్లు స్వాధీనం

## వివరాలు వెల్లడించిన వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

### స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు..

1. 1590 నకిలీ 500 రూపాయల నోట్లు విలువ Rs 7,95,000/-
2. కంప్యూటర్, ప్రింటర్, పేపర్, రిబ్బన్
3. మొబైల్ ఫోన్లు నకిలీ నోట్ల చలామణి పైన చట్టరీత్యా కటినమైన చర్యలు ఉంటాయి అని జిల్లా ఎస్పీ తెలిపారు. నిరక్షరాస్యులు, చిరు వ్యాపారులు, వృద్ధులు రద్దీగా ఉండే వ్యాపార సముదాయాలను, లక్యంగా చేసుకొని నేరస్తులు దొంగ నోట్లను చలామణి చేస్తుంటారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దొంగ నోట్లకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలి అని ఎస్పీ తెలిపారు.

తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి అధ్వర్యంలో సీఐ సంతోష్ కుమార్, తాండూర్ టౌన్ ఎస్ ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ అంజద్, పోలీస్ కానిస్టేబుల్. శివ కుమార్, సాయప్ప, షబీల్, ప్రభులింగంలు నిందితులను నకిలీ కరెన్సీ పెట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. వారికి తగిన ప్రోత్సాహకాలు ఇస్తామని ఎస్పి తెలిపారు.



**వికారాబాద్ , జూలై 20 (ప్రజా స్వరం):**

నకిలీ నోట్లు చలామణి చేసి నలుగురు నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. వికారాబాద్ జిల్లా తాండూరు పోలీసులు అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసు పూర్తి వివరాలు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 8 గంటలకు తాండూర్ పట్టణంలోనీ రైల్వే స్టేషన్ సమీపంలో వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని అయ్యప్ప నగర్ లో నివసించే మండిగి చంద్రయ్య వయస్సు 51 సం, వృత్తి : బండల వ్యాపారం, పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద 500 రూపాయల నకిలీ నోట్లు 90 స్వాధీనం చేసుకొని నిందితుని పైన కేసు నమోదు చేసుకొని అతని సమాచారం మేరకు మిగతా నిందితులు అయిన 1. ఇచ్చాపురం జగదీష్, 2. బడుగంటి వీర వెంకట రమణ 3. ప్రగల్లపాటి శివకుమార్ పోలీసులు పట్టుబడ్డారు. వీరు ఇచ్చాపురం జగదీష్ నివాసం ఉండే మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా , దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిదది లోని మల్లంపేట లో వృషభాద్రి అపార్ట్మెంట్లో ఉండగా అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి నకిలీ 500 రుపాయల నోట్లు 1500 విలువ మొత్తం 7,50,000 రూపాయల తో పాటు నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించిన కంప్యూటర్ మానిటర్, సి పి యు ప్రింటర్, పేపర్లు, రిబ్బన్ మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోడం జరిగింది.

### నిందితుల నేర చరిత్ర

1. మండిగి చంద్రయ్య, వయస్సు 51 సం, వృత్తి బండల వ్యాపారం, కులం ముదిరాజ్, నివాసం ఇంధర్ చెడ్, బషీరాబాద్ మండలం ప్రస్తుత నివాసం అయ్యప్ప నగర్, తాండూర్ వికారాబాద్ జిల్లా.
2. జగదీష్ వయస్సు 42 సం, కులము చాకలి, వృత్తి మాజీ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, మార్కెటింగ్ నివాసం సుంకరిపేట విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత నివాసం మల్లంపేట బాచుపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.
**గత నేర చరిత్ర :** గతంలో ఇతను బ్యాంక్ ఆఫ్ బరోడా జహీరాబాద్ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్నపుడు బ్యాంక్ నిధులను దుర్వినియోగం చేసినందుకు ఇతనిపై సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీస్ స్టేషన్నందు కేసు నమోదు కాగా ఒక నెల సంగారెడ్డి జిల్లా కంది జైలు లో ఉన్నాడు.
3. బడుగంటి వీర వెంకటరమణ వెంకీ వయస్సు 27 సం, వృత్తి వెల్డర్ కులము పద్మశాలి నివాసము నరసాపురపుపేట గ్రామం, రామచంద్రాపురం మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్ర ప్రదేశ్.
**గత నేర చరిత్ర :** గతంలో ఇతను నకిలీ నోట్లు చలామణి చేసినందుకు రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నందు కేసు నమోదు అయ్యింది. అలాగే గంజాయి అక్రమ రవాణా చేసినందుకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ నందు కేసు కాగా మూడు నెలలు సంగారెడ్డి జిల్లా కంది జైలు లో ఉన్నాడు. అప్పుడు ఇతనికి జైలులో ఇచ్చాపురం జగదీష్ తో పరిచయం ఏర్పడింది. అలాగె వడ్యాది మాడుగుల పోలీస్ స్టేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా నందు కూడా గంజాయి అక్రమ రవాణా చేసినందుకు కేసు నమోదు అయింది .
4. ప్రగల్లపాటి శివకుమార్ వయస్సు 43 వృత్తి ఫోటోగ్రాఫర్ కులము వైశ్య నివాసము తమరాడ గ్రామము కిర్లంపూడి మండలం తూర్పుగోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి



**మెదక్, జులై 20 (ప్రజా స్వరం) :**

కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలనీ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి సిబ్బందితో నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలనీ, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలనీ అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలనీ, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలనీ అన్నారు. అలాగే ఎన్ బి డబ్ల్యూల అమలు, పెండింగ్ వాటి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. రిసెప్షన్, క్రైమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర విధులు నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో విజిబుల్ పోలిసింగ్ ప్రాముఖ్యత గురించి వివరించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ డీఎస్పీ రాజేష్, డీసీఆర్బీ సీఐ మధుసూదన్ గౌడ్, ఎస్‌బి సీఐ సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ అందజేత



**మేడ్చల్, జూలై 20 ( ప్రజా స్వరం) :**

మేడ్చల్‌కు చెందిన బొల్లి భాగ్యమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.27 వేల చెక్కును మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శనివారం లబ్ధిదారుల కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్‌గౌడ్, మహేష్ యాదవ్, నాగేష్ ముదిరాజ్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు



**మేడ్చల్, జూలై 20(ప్రజాస్వరం) :**

ప్రభుత్వం చేపడుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు శుభ్ర పర్చుకోవాలని కోరారు. వర్షాకాలం కావడంతో డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధుల భారిన ప్రజలు పడే అవకాశం ఉందని, కాబట్టి మున్సిపాలిటీలోని ప్రజలు తమ ఇంటి పరిసరాల్లోని పూల కుండీల్లో, టైర్లలో, కూలర్లలో నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రామచందర్, శ్రీనివాస్, భిక్షపతి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ సాధిస్తాం

**మెదక్, జులై 20 (ప్రజా స్వరం) :**

ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌ను సాధ్యమైనంత తొందరగా సాధించి అన్ని రకాల కేటగిరీల ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ వచ్చే విధంగా పీఆర్టీయూ రాష్ట్ర శాఖ కృషి చేస్తుందని మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ అన్నారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రం పీఆర్టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో సభ్యత్వ నమోదును తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను కోరారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డితో రాష్ట్ర శాఖ సర్వీస్ రూల్స్ గురించి, సర్వీస్ రూల్స్‌పై ప్రాథమిక దశలో చర్చలు పూర్తయ్యిందని, వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయులకు త్వరలోనే సర్వీస్ రూల్స్ అమలు చేస్తామన్నారన్నారు. దీంతో జూనియర్ కాలేజ్ లెక్చరర్స్‌గా, డైట్ కాలేజ్ లెక్చరర్లుగా, యంఈవోలుగా, పదోన్నతులు పొందడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని, దానికి రాష్ట్ర శాఖ కృషి చేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో మండల, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరిగే చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్ కుమార్, సతీష్‌రావు, అంజిబాబు, తాళ్ల శ్రీనివాస్, పంతులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామాకు పెన్ను దొరకడంలేదా?

### మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్

**మెదక్, జులై 20 (ప్రజా స్వరం) :**

తమకు పదవులు, రాజీనామాలు కొత్త కాదన్న హరీశ్‌రావుకి ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం రాజీనామా చేయడానికి పెన్ను దొరకడం లేదని హాఫిజ్ మొల్సాబ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ చేయలేరనుకొని రాజీనామా చేస్తానంటూ సవాల్ విసిరిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు, కాంగ్రెస్ ప్రభుత్వం గడువు కంటే ముందే రుణమాఫీ ప్రారంభించడంతో దిమ్మ తిరిగినంత పనియందన్నారు. కాంగ్రెస్ సార్కర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని, కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం అన్నారు. హరీశ్‌రావుకు ఉద్యమ సమయంలో పెట్రోల్ దొరికింది కానీ.. అంటించుకునేందుకు అగ్గిపెట్టె దొరకలేదని ఎద్దేవా చేశారు. 2 లక్షల రుణమాఫీ చేసే సరికి, సవాల్ విసిరిన హరీశ్‌రావు రాజీనామా చేయడానికి పెన్ను, పేపరు దొరకడం లేదని ఎద్దేవా చేశారు.

## కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం

**వికారాబాద్, జూలై 20 (ప్రజాస్వరం):**

వికారాబాద్ కలెక్టరేట్ లో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

## వర్షపు నీరు నిల్వకుండా చర్యలు

### మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్

**రామాయంపేట, జూలై 20 ( ప్రజా సర్వం) :**

వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్ శనివారం అధికారులను ఆదేశించారు. పట్టణంలోని కాలనీవాసుల ఇచ్చిన సమాచారం మేరకు రాత్రి వర్షాలకు ఐదో వార్డులోని పాత పెట్రోల్ పంపు వెనుక ఇండ్ల మధ్యన నీరు నిల్వ అయ్యింది. దీంతో జెసీబీ ద్వారా కాలువ తీసి దాని ద్వారా ఇండ్లు మధ్య నుండి నీరును బయటకు పంపించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, చంద్రపు కొండల్‌రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, కాలనీవాసులు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

**- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ రామారావు**

**వికారాబాద్, జూలై 20 ( ప్రజాస్వరం):**

వికారాబాద్ జిల్లాలో పార్టీ పటిష్టత గురించి పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ రామారావు కోరారు. వికారాబాద్ జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశానికి ముఖ్యతిథులుగా బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి విజయ రామారావు హాజరైనారు. శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు విధిగా వివరించాలని సూచించారు. బీజేపీ అధిష్టానం నాయకులు, కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటుందని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చేసే తప్పిదాలపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు, నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజా పోరాటాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, రొంపల్లి మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ రైతుబంధు అధ్యక్షులు పులుమద్ది వెంకటయ్య, రుద్రారం వెంకటయ్య, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పరమేష్, శ్రీను, ఆనంద్, ఉప సర్పంచ్ యాదయ్య, యువ నాయకులు రాజు, మొల్లప్ప, కృష్ణ, జనార్ధన్, అరవింద్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ 'గృహజ్యోతి' వర్తింపజేయాలి



**వికారాబాద్, జూలై 20 (ప్రజాస్వరం):**

గృహజ్యోతి ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శనివారం కొడంగల్ మున్సిపాలిటీ లో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయ సమీపంలోని వడ్డెరగల్లి లోని ఒక కుటుంబానికి సంబంధించిన వ్యక్తులను గృహ జ్యోతిలో భాగంగా విద్యుత్తు జీరో బిల్లు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై అడిగి తెలుసుకున్నారు. దీనికి లబ్ధిదారులు విద్యుత్తు జీరో బిల్లు వస్తుందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీకి సంబంధించి బ్యాంక్ ఖాతాల్లో చూసుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో నిర్మించిన రోడ్లు, మురుగు కాలువలను పరిశీలించారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న మున్సిపాలిటీ భవనాన్ని సందర్శించి పనులను వేగవంతం చేసి వాడుకలోకి వచ్చే విధంగా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం చేపడుతున్న పనుల వివరాలను సంబంధిత ఇంజనీర్ల ద్వారా క్షుణ్ణంగా అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కలెక్టర్ పర్యటన లో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

**పనుల పరిశీలన...**

కొడంగల్ మున్సిపాలిటీలో జరిగిన టి యు ఎఫ్ ఐ డి సి పనులను కలెక్టర్ ప్రతీక్ జైన్ తనిఖీ చేశారు. గతంలో రూ.25 కోట్ల నిధులతో సిసి రోడ్లు, మురుగు కాలువలు, మున్సిపల్ బిల్డింగ్ పనులు జరిగాయి. కాలనీలలో జరిగిన పనులను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజల నుండి సమాచారం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసిల్దార్ విజయ్ కుమార్, డి ఈ సాజిద్, ఏఈ రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసత్యపు ప్రచారానికే పరిమితం

### వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్, జులై 20(ప్రజాస్వరం) :**

కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఆంక్షలతో చేస్తున్న రుణమాఫీ చూస్తూ ఉంటే అత్త సొమ్మును అల్లుడు దానం చేసే విధంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం గజ్వేల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏకకాలంలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు 39 లక్షల మందికి రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉండగా కేవలం 11 లక్షల మందిని మాత్రమే ఎంపిక చేయడం చాలా దారుణం అన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యపు ప్రచారాలకే పరిమితమవుతుందన్నారు. రుణమాఫీ కానీ రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు, రైతులు రుణమాఫీ కాక బ్యాంకర్ల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తూ ఉంటే చాలా బాధ వేస్తుందన్నారు, వానాకాలంలో రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. వానాకాలంలో రైతులు నారుమడ్లతో పెట్టుబడి సహాయం గురించి ఎదురు చూస్తున్నారన్నారు. అది వేయడం చేతకాక రైతుబంధు నిధులను రుణమాఫీ పేరిట వేస్తూ ఏదో ఘనకార్యం చేస్తున్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌలు రైతులకు రైతులకు ప్రతి ఎకరానికి 15000 చొప్పున రైతు బంధు సొమ్మును వెంటనే జమ వెంటనే ప్రతి ఒక్క రైతు ఖాతాలో జమ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలలో రైతులకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమవుతోందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ధగా చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూస్తూ ఉంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఉందని ఎద్దేవా చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు రైతుల పాలిట మరణ శాసనలు అయ్యాయని విమర్శించారు, ఆంక్షలతో కూడిన రుణమాఫీని లక్షలాది మంది రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నాట్లు వేయకముందే రైతు ఖాతాలో గత కేసీఆర్ హయాంలో రైతుబంధు సొమ్మును జమ చేశారని తెలిపారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత కేసీఆర్ ది మాత్రమే అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తూ పంటలు కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఆంక్షలు లేకుండా 28 వేల కోట్ల రూపాయల రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అరకొర విధానాల వలన, ఆంక్షలు వలన, అవగాహన లోపంతో రైతుల యొక్క నడ్డిని విధిస్తూ రైతులను ఆర్థికంగా దిగజారుస్తూ రైతుకు భరోసా కల్పించకుండా రైతులను అగమ్య గోచారాన్ని గురిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కింద ప్రతి 15000 రూపాయలు ఇవ్వాలని, కౌలు రైతులకు రూపాయలు పన్నెండు వేలు ఇవ్వాలని, రైతులకు 24 గంటల ఉచిత నాణ్యత మైన కరెంటు అందించాలని, రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

శనివారం, 19 జూలై 2024 www.prajaaswaramdaily.com 2PM

# నిరుద్యోగులపై పాశవిక దాడులు

## లైబ్రరీలో ఉన్న విద్యార్థులను ఈడ్చుకొచ్చి అరెస్ట్ చేశారు

## గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు బీఆర్ ఎస్ ఫిర్యాదు

## ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నాలు.. ఇప్పుడు దాడులా : కేటీఆర్



హైదరాబాద్, జూలై 20 (ప్రజాస్వరం) : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వారిపై కక్ష్యపూరింతంగా దాడులు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి శనివారం ఆయన పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగుల అంశంపై గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రాష్ట్రంలో రాజ్యాంగ హననం జరుగుతున్నదని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తుంగలో తొక్కుతున్నదని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. సిటీ సెంటర్ లైబ్రరీలో ఉన్న విద్యార్థులను ఈడ్చుకొచ్చి అరెస్టులు చేశారని, నిరుద్యోగులపై దాడులు కేసులు పెట్టడం చూస్తుంటే హైదరాబాద్ లో భయానక వాతావరణం ఎలా ఉందో సూచిస్తున్నదన్నారు. రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ చెబుతున్న మాటలను తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని, అక్రమంగా పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుందన్నారు. తేదీలతో సహా పార్టీ మారిన ఎమ్మెల్యేల వివరాలను గవర్నర్ కు సమర్పించామన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీ–ఫామ్ పై పోటీ చేశారని గవర్నర్ కు వివరించామన్నారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కూడా కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు పోటోకాల్ విషయంలో జరుగుతున్న అవమానాలపై గవర్నర్ కు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. తమ ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించిన గవర్నర్ ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పినట్లు తెలిపారు.

### మేడిగడ్డపై.. ఇప్పుడేమంటారు..

కాళేశ్వరంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని, మేడిగడ్డ పూర్తిగా కొట్టుకుపోయిందని మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. మేడిగడ్డలో జరిగింది చిన్న విషయమే అని తాము మొదటి నుంచి చెబుతున్నామని కానీ దాన్ని కాంగ్రెస్ పార్టీ భూతద్దంలో పెట్టి చూపిందని విమర్శించారు. మేము అన్నట్టుగానే కొద్ది రోజుల్లోనే మేడిగడ్డను రిపేర్ చేశారని ఈరోజు గోదావరిలో వరద వస్తున్నా దాన్ని తట్టుకుని మేడిగడ్డ నిలబడిందని ఇదే కాళేశ్వరం గొప్పతనానికి నిదర్శనం అన్నారు. త్వరలోనే మేడిగడ్డను సందర్శించి అక్కడి వాస్తవాలను వీడియోలు తీసి ప్రజలకు వివరిస్తామన్నారు.

### పరీక్షలు వాయిదా వేస్తే ఎన్నికోట్లు ముట్టాయి?

ఉద్యోగాల భర్తీలో పోస్టుల సంఖ్య పెంచడంతో పాటు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునే వరకు నిరుద్యోగ యువత పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని చెప్పారు. గ్రూప్–2 వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు నెలకు రూ.100 కోట్ల లాభం వస్తుందనే సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మరి ఇప్పుడు నాలుగు నెలలు వాయిదా వేశారు అందులో కాంగ్రెస్ పార్టీకి వాటాలు ముట్టాయోమో ముఖ్యమంత్రే చెప్పాలన్నారు.



# నగరం నుంచే 65 శాతం ఆదాయం

హైదరాబాద్, జూలై 20 (ప్రజాస్వరం) : గోపన్‌పల్లి ఫ్లైఓవర్‌ను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. జెండా ఊపి ఫ్లైఓవర్‌పైకి ఉమెన్ బైకర్‌ను అనుమతించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాంధీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఎం మాట్లాడారు. గోపన్‌పల్లిలో ఎకరం రూ.100 కోట్లు పలుకుతోందని, ఐటీ, ఫార్మా సంస్థల వల్ల భూమి ధర పెరిగిందని పేర్కొన్నారు. గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణకు 65 శాతం ఆదాయం జంట నగరాల నుంచే వస్తోందని, హైదరాబాద్‌కు ఎవరు వచ్చినా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, దేశం నలుమూలల నుంచి ఎవరు వచ్చినా అక్కున చేర్చుకుంటున్నామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి హైడ్రా వ్యవస్థను తీసుకువస్తున్నామని, మూసీని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని, ఇందుకోసం ఐదేళ్లలో 1.50 లక్షల కోట్లను వెచ్చిస్తామని పేర్కొన్నారు.

**ఎవరు వచ్చినా అక్కున చేర్చుకునే హైదరాబాద్**

**సీఎం రేవంత్‌రెడ్డి**

## రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం

హైదరాబాద్: 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజాభవన్ లో ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగుల బాధలు తమకు తెలుసని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చామని చెప్పారు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్–2ను వాయిదా వేశామని చెప్పారు. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నామని చెప్పారు.

### జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం

ప్రతీ ఏటా జూన్ 2న నోటిఫికేషన్ ఇచ్చి, డిసెంబర్9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తామని సీఎం తెలిపారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరపున సాయం చేస్తున్నామని చెప్పారు. మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి, సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి, ఐఏఎస్, ఐపీఎస్ లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుందని చెప్పారు. నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవని, యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైందన్నారు. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాల నివారణ కోసం యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

# నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం



**భాజపా యువమోర్చా నిరుద్యోగ మహాధర్నాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్, జూలై 20 (ప్రజాస్వరం) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ లోని ధర్నా చౌక్లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని విమర్శించారు. నిరుద్యోగులకు మేలు చేస్తామని ప్రమాణం చేసి హామీలను విస్మరించారని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించిన కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధిచెప్తారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారిందని, రాష్ట్రంలో అవినీతి కొనసాగుతోందని, అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే మార్పు వచ్చిందని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో హామీలన్నీ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల తీర్పును కాలరాసి ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారని అన్నారు. ప్రజావాణిని వినిపించడానికి భాజపా కృషి చేస్తుందని చెప్పారు. నిరుద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలని, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో పోస్టులను 2వేలకు పెంచాలి. గ్రూప్ 3 పోస్టులను 3వేలకు పెంచాలని, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశఆరు. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలకు కూలిన భవంతి.. ముంబయిలో ఇద్దరి మృతి



ముంబయి, జూలై 20 (ప్రజాస్వరం): గత కొద్ది రోజులుగా ముంబయిలో కురుస్తున్న భారీ వర్షాలతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా శనివారం ఓ భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గ్రాంట్ రోడ్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉదయం 10.30గంటలకు భారీ వర్షాల కారణంగా శనివారం ఓ భవనంలోని ఒక భాగం కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. భవనంలోని ఒక భాగం పూర్తిగా కూలిపోగా, మరికొంత భాగం ప్రమాదకరంగా వేలాడుతూ ఉంది. కాగా అగ్నిమాపక సిబ్బంది ఇప్పటి వరకు 13 మందిని రక్షించారు. భవనంలోని నివాసితులు శిథిలాల కింద చిక్కుకొని ఉంటారని, వారిని బయటకు తీయడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు.

## యూపీఎస్సీ చైర్మన్ మనోజన్‌సోనీ రాజీనామా!



ఢిల్లీ, జూలై 20 (ప్రజాస్వరం): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మనోజ్ సోనీ తన పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు శనివారం వెల్లడించాయి. గతేడాది ఏప్రిల్ నెలలోనే బాధ్యతలు చేపట్టిన ఆయన.. ఇంకా ఐదేళ్ల పదవీకాలం ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేయడం గమనార్హం. ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ వివాదం వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ వివాదంతో మనోజ్ సోనీ రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు పదిహేను రోజుల క్రితమే ఆయన తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించినట్లు పేర్కొన్నాయి. అయితే, దీన్ని ఇంకా ఆమోదించలేదని సదరు వర్గాలు తెలిపాయి. 2017లో యూపీఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా చేరి గతేడాది మే నెలలో చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు.

## ఉగ్రవాదుల వేటకు పారా కమాండోలు

ఢిల్లీ, జూలై 20 (ప్రజాస్వరం): జమ్మూకశ్మీర్ లో జవాన్లపై జరుగుతున్న ఉగ్రదాడులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. జమ్మూ, రాజౌరి, పూంచ్, రియాసి, కథువా జిల్లాల్లో జరుగుతున్న దాడుల్లో సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉగ్రవాదులకు లక్ష్యంగా మారుతుండడంతో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ లను చేపడుతున్నాయి. ఉగ్రవాదులను వేటాడేందుకు దాదాపు 500 మంది పారా స్పెషల్ ఫోర్సెస్ కమాండోలను ఆ ప్రాంతంలో మోహరించినట్లు రక్షణ వర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కూడా తమ చర్యలను వేగవంతం చేశాయి. ఉగ్రవాదులకు మద్దతిచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా అధికారులు పేర్కొన్నారు. పాకిస్థాన్ దురాక్రమణను ఎదుర్కోవడానికి ఇప్పటికే 4000 మంది భద్రతా దళాలను మోహరించామని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఉగ్ర వ్యతిరేక ఆపరేషన్లలో భాగంగా భద్రతా దళాల సంసిద్ధతను సమీక్షించేందుకు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది నేడు జమ్మూకశ్మీర్ లో పర్యటించనున్నారు.



## సైబరాబాద్ పరిధిలో డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్, జూలై 20 (ప్రజాస్వరం): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. దాదాపు కిలో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరు ఇతర ప్రాంతాల నుంచి డ్రగ్స్ తెచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై సాయంత్రం నాలుగు గంటలకు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.